క్లుప్తంగా

ఉరవకొండ సీఐగా మహానంది బాధ్యతల స్వీకరణ



పెన్నహోబిలం లక్ష్మీనృసింహుడిని దర్శించుకుంటున్న సీఐ మహానంది

ఉరవకొండ: ఉరవకొండ అర్బన్ సీఐగా బి.మహానంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం పీటీసీలో పనిచేస్తున్న ఈయన్ను ఉన్నతాధికారులు అర్బన్ సీఐగా బదిలీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సురేష్‌బాబు అనంతపురానికి వీఆర్‌కు వెళ్లారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తామని సీఐ తెలిపారు. అనంతరం పెన్నహోబిలం లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని, పూజలు చేశారు.

గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి



ఓబులేసు మృతదేహం

కళ్యాణదుర్గం: ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రేరియన్ ఓబులేసు (45) విధులు నిర్వహిస్తూనే గుండెపోటుతో శుక్రవారం మృతిచెందాడు. ఓబులేసును కళాశాల సిబ్బంది హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయి తే అప్పటికే ఓబులేసు మృతి చెందినట్లు వైద్యు లు నిర్ధారించారు. ఓబులేసు మృతిపై ప్రిన్సిపాల్ మల్లికార్జున, కళాశాల సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓబులేసుది స్వగ్రామం ఉరవకొండ. నాలుగేళ్ల క్రితం కళ్యాణదుర్గానికి బదిలీపై వచ్చారు. మృతుడికి భార్య ఉమా ఉంది. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షేడ్ నెట్లతో లాభదాయక పంటలు



షేడ్ నెట్లు పరిశీలిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం: షేడ్ నెట్లతో రైతులు లాభదాయక పంటలు సాగు చేయొచ్చని ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఈస్ట్ కోడిపల్లి, మల్లిపల్లి, తిమ్మగానిపల్లి గ్రామాల్లో రైతులు లక్ష్మన్న, అంజినప్ప, విరూపాక్షికి చెందిన షేడ్ నెట్లను పరిశీలించారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి కృష్ణతేజ, కేవీకే శాస్త్రవేత్త యుగంధర్, హార్టికల్చర్ అసిస్టెంట్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1,05,871 రికవరీకి ఆదేశం



ప్రజావేదిక నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం : ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనుల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల నుంచి రూ. 1,05,871 రికవరీ చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు ఆదేశించారు. శుక్రవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ సలీం బాషా, ఏపీడీ సుధాకర్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రమణా రెడ్డి, ఏపీడీ రమేష్ నాయక్, ఎంపీడీఓ నందకిశోర్, ఎస్ఆర్పీ మీరావలి 16 పంచాయతీల్లో రూ. 9.74కోట్లు నిధులతో 838 పనులు చేపట్టారు. మండల ఉపాధి హామీ సిబ్బందికి రూ. 2,60,500 పెనాల్టీ విధించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, డీఆర్పీలు, ఉపాధి హామీ ఏపీఓ పండరీష్ , ఈసీ జయ ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే లక్ష్యం నిర్దేశించుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ వీరేష్

రాయదుర్గంటౌన్ : విద్యార్థి దశ నుంచే లక్ష్యం నిర్దేశించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులు తమ భవిష్యత్తును ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలు, ఆలోచన విధానంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు రామాంజనేయులు, బయపరెడ్డి పాల్గొని విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై వీడియోల రూపంలో అవగాహన కల్పించారు.

ఆదాయ మార్గంపై వెనకడుగు

- చెళ్లికెర మీదుగా బెంగళూరు రూట్‌కు భారీ డిమాండ్
- రాయదుర్గం – బెంగళూరుకు 14 సర్వీసులు నడుపుతున్న కేఎస్ ఆర్టీసీ
- ఇంటర్‌స్టేట్ పర్మిట్‌లు తీసుకొని బస్సులు నడపడంలో ఏపీఎస్ ఆర్టీసీ నిర్లక్ష్యం
- ఆంధ్ర సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికుల అసంతృప్తి



రాయదుర్గంటౌన్: పట్టణం నుంచి పల్లెలకూ ప్రగతి రథాలను నడుపుతాం.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యం.. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి, ప్రాణాల మీదుకు తెచ్చుకోకండి.. అని ఏపీఎస్ ఆర్టీసీ సిబ్బంది ప్రచారం చేస్తున్నారు గానీ.. ఆశించినంతకంటే అధిక ఆదాయం ఉండే పొరుగు పట్టణాలు, నగరాలకు సర్వీసులను నడపడం లేదు. రాయదుర్గం నుంచి చెళ్లికెర, హిరియూర్, టుంకూరు మీదుగా బెంగళూరు సిటీకి వెళ్లేందుకు ప్రయాణికుల నుంచి రాయదుర్గంలో భారీగా డిమాండ్ ఉంది. కానీ ఇలాంటి రూట్‌లో రాయదుర్గం ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుంచి ఒక్క ఆంధ్రా సర్వీసు కూడా నడపకపోవడం ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

కర్ణాటక డిపోకు చెందిన దాదాపు 14 కేఎస్ ఆర్టీసీ సర్వీసులు రాయదుర్గం నుంచి బెంగళూరు సిటీకి, బెంగళూరు సిటీ నుంచి రాయదుర్గంకు నడుస్తుండడాన్ని బట్టి చూస్తే ప్రయాణికుల నుంచి ఏ మేర డిమాండ్ ఉందో స్పష్టంగా తెలుస్తోంది. ఉదయం మూడు సర్వీసులు, మధ్యాహ్నం ఒక సర్వీసు, రాత్రి మూడు సర్వీసులు మొత్తం రోజుకు 7 సర్వీసులు రాయదుర్గం నుంచి బెంగళూరుకు నడుస్తున్నాయి. రాయదుర్గం డిపో నుంచి బెంగళూరు సిటీకి రెండు ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులు మాత్రమే నడుస్తున్నాయి. అది కూడా అంతగా డిమాండ్ లేని బెళుగుప్ప, కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపురం మీదుగా ఉదయం 8.30 గంటలకు ఒక సర్వీసు, రాత్రి 10.30 గంటలకు ఒక సర్వీసు నడుస్తున్నాయి. ఈ రూట్‌లో ప్రయాణికుల నుంచి ఆశించిన మేర డిమాండ్ ఉండదు.

సరిహద్దు కావడంతో అందరికీ ఇష్టమైన రూట్ : కర్ణాటక సరిహద్దుకు కేవలం 12 కిలో మీటర్ల దూరంలో రాయదుర్గం ఉంది. దీంతో ఆది నుంచి ఇక్కడ వ్యాపార రీత్యా, వైద్యం, ఉద్యోగాలు, ఇతరాత్ర పనులకు ఎక్కువగా నిత్యం రాకపోకలు సాగిస్తారు. అంతే కాక ఈ రూట్‌లో వచ్చే నగరాల్లో రాయదుర్గం వాసుల బంధుగణం భారీగా ఉంది. అంతేకాక బెంగళూరు సిటీ వరకు జాతీయ రహదారి కలుస్తుంది. అందుకే అత్యధికంగా ఈప్రాంత వాసులు మొలకాల్మూరు, చెళ్లికెర, హిరియూర్ రూట్‌లో ప్రయాణం సాఫీగా సాగుతుందని ఇష్టపడుతారు. ఈరూట్‌లో రాయదుర్గం డిపో నుంచి బస్సులను ఎందుకు లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మంచి డిమాండ్ ఉన్న రూట్‌లో బెంగళూరుకు బస్సులు నడిపితే ఆదాయంతో పాటు ప్రయాణికులకూ సౌకర్యంగా ఉంటుంది. ఆదాయం వచ్చే రూట్‌లలో స్థానిక బస్సులు నడపకపోవడంతో కేఎస్ ఆర్టీసీ వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దాదాపు 14 సర్వీసులు నడుపుతున్నారు.

ఇంటర్‌స్టేట్ పర్మిట్లు తీసుకోవడంలో అలసత్వం.. కేవలం ఇంటర్ స్టేట్ పర్మిట్లు తీసుకుని బెంగళూరుకు బస్సులు నడపడంలో ఆర్టీసీ అధికారులు విఫలమవుతున్నారు. ఉన్నత స్థాయిలో పర్మిట్ల కోసం కర్ణాటక ఆర్టీసీ అధికారులతో చర్చిస్తే సమస్య కొలిక్కివస్తుంది. ఇవేమి అధికారులు పట్టించుకోకపోవడంతో రాయదుర్గం వాసులకు చెళ్లికెర రూట్‌లో బెంగళూరుకు బస్సు వసతి కలగానేమారుతోంది. మరోవైపు కర్ణాటక ఆర్టీసీ అధికారులు బెంగళూరుకే కాక రాయదుర్గం నుంచి అనంతపురంతోపాటు ఇతర ప్రాంతాలకు పర్మిట్లు తీసుకుని విచ్చలవిడిగా బస్సులు నడుపుతూ మన ఆదాయానికి గండికొడుతున్న పరిస్థితి ఉంది. అయినా అక్కడి అధికారుల్లో చలనం లేకపోవడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రా సర్వీసులు నడపాలి



రాయదుర్గం వాసులకు సౌకర్యంగా ఉండే చెళ్లికెర, హరియూర్, టుంకూరు రూట్‌లో ఆంధ్ర ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలి. ఇక్కడి బస్సులు లేక కర్ణాటక బస్సులను ఆశ్రయిస్తున్నాం. ఎక్కువగా బెంగళూరుకు కర్ణాటక బస్సుల్లోనే వెళతారు. ఇబ్బంది లేకుండా రోజుకు ఏడు కర్ణాటక బస్సులు బెంగళూరుకు అందుబాటులో ఉంటాయి. ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు స్పందించి చెళ్లికెర రూట్‌లో బెంగళూరుకు బస్సులు నడపాలి.

– బి.మస్తాన్, జీన్స్ గార్మెంట్స్ వ్యాపారి, రాయదుర్గం

ఇంటర్‌స్టేట్ పర్మిట్ల కోసం చర్చిస్తాం



రాయదుర్గం నుంచి బెంగళూరుకు ఆంధ్రా సర్వీసులు నడిపేందుకు ఇరు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులతో చర్చించాల్సి ఉంది. ఇంటర్‌స్టేట్ పర్మిట్లు తీసుకోవాలి. నేను ఇటీవల డీఎంగా బాధ్యతలు చేపట్టా. ఇక్కడ అవసరం మేరకు ఆంధ్ర సర్వీసులు నడిపే విషయమై ఆర్ఎం దృష్టికి తీసుకెళుతా. లేదంటే క్షేత్రస్థాయిలో పర్యటించి, నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తాం.

– జె.శ్రీనివాసరావు, ఆర్టీసీ డిపో మేనేజర్, రాయదుర్గం

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి క్షీరాభిషేకం



శ్రీవల్లి, దేవసేన, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు క్షీరాభిషేకం చేస్తున్న వేదపండితులు

ఉరవకొండ: పట్టణంలోని ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి, కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని స్వామికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. 108 లీటర్ల పాలతో క్షీరాభిషేకం చేశారు. ఉదయం స్వామికి శత రుద్రాభిషేకం, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి కల్యాణోత్సవానికి సంబంధించిన లగ్న పత్రిక సిద్ధం చేశారు. నాగమండలారాధన, కుంకుమార్చన జరిగింది. ఆలయ ఈఓ కృష్ణయ్య, ఆలయ అర్చకులు దివాకర్ శర్మ, నాగరాజుశర్మ పాల్గొన్నారు.

నేడు స్వామి వారి కల్యాణోత్సవం: ఉత్సవాల్లో భాగంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం శనివారం వైభవంగా జరగనుందని ఆలయ ఈఓ కృష్ణయ్య తెలిపారు.

చిరుత దాడిలో మూడు జీవాల మృతి

కుందుర్పి: మండలంలోని కెంచంపల్లిలో శుక్రవారం చిరుతల దాడిలో రెండు మేకపోతులు, ఒక గొర్రె మృతిచెందినట్లు బాధితులు నాగప్ప, లింగమ్మ తెలిపారు. కలిగొలిమి సమీపంలోకి మేతకు వెళ్లిన రెండు మేక పోతులపై చిరుత దాడి చేసింది. గంటల వ్యవధిలోనే మృతి చెందాయని రైతులు తదితరులు తెలిపారు. బెస్తరపల్లి మార్గంలో ఈరన్న అనే వ్యక్తి గొర్రెలను మేపుతుండగా చిరుత గొర్రెపై దాడి చేసింది.

అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు

- మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి



రాయదుర్గంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి



కళ్యాణదుర్గంలో నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాయదుర్గం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసం వద్ద అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళుల ర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శారద, శ్రీలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, బొమ్మనహాళ్ మండల కన్వీనర్ రామాంజనేయులు, సర్పంచులు కేపీదొడ్డి రమేష్, రాయంపల్లి రామాంజనేయులు, నేత్రపల్లి హేమారెడ్డి, కోఆప్షన్ సభ్యులు దిలవర్‌బాష, కడ్డిపుడి నజీర్, దళిత నాయకులు బీటీపీ గోవిందు, కేఎం రాజు, వన్నూర్‌స్వామి, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివా, గౌని శ్రీరామిరెడ్డి, గోల్డ్ ఫుని, రామాంజనేయులు, కణేకల్లు మాజీ జెడ్పీటీసీ గణిగేర నాగిరెడ్డి, గొడిశలపల్లి రామకృష్ణారెడ్డి, బొమ్మనహాళ్ వైస్ ఎంపీపీ రమేష్, మురడి మురళీమోహన్‌రెడ్డి, మెకానిక్ బాష పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

కళ్యాణదుర్గం రూరల్: అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుద్దామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు బోయ తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం బీఆర్ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వేడుకలు నిర్వ హించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, నాయకులు బాబుజీ, బిక్కిహరి, లాయర్ హను మంతరాయుడు, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, షేక్షా, అబ్జల్, అనిల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ రిజర్వేషన్లు అమలు చేయాలి

కూడేరు: రాజ్యాంగ రిజర్వేషన్లను పాలక పక్షాలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు రాజు, లక్ష్మన్నలు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను దళిత సంఘాల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు రాజు, లక్ష్మన్న, మండల నేతలు పరమేష్, సంగప్ప, రామాంజనేయులు, తిప్పన్న, పెన్నోబులేసు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాదాస్వామి, మండల కన్వీనర్ సత్యానారాయణశాస్త్రి, ఎస్సీసెల్ తాలూకా అధ్యక్షుడు తిప్పేస్వామి, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి, సర్పంచ్ మారుతేశ్వరీ, డివిజన్ ఐటీ విభాగం అధ్యక్షుడు మరిస్వామి, వార్డు సభ్యుడు మంజునాథ్, ఎలక్ట్రీషియన్ నాగేంద్ర, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్,మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మీ, ఎంపీటీసీ హనుమంతరాయుడు, తిప్పయ్య పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఏపీఓ భాగ్యలక్ష్మీ, టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్, నాగేంద్ర, నాగరాజు, ఉలిగన్న, బ్రహ్మయ్య, డీజీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాకే రమేష్ పాల్గొన్నారు.

ఉరవకొండ: పట్టణంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి ర్యాలీ చేశారు. ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, విశ్రాంత ఎస్‌బీఐ ఉద్యోగి నాగన్న, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎంఈఓ నాగమణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక సర్పంచు మోనాలిసా, మల్లెల జగదీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెంజిమెన్, గ్రామపెద్దలు మన్యం ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ శివలింగప్ప, బంజారా నాయకుడు సుబ్రమణ్యం నాయక్, ఎంఆర్‌పీఎస్ మాజీ అధ్యక్షుడు సుకుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు పట్టాభాజా పీరా, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం రంగప్రసాద్, రెవెన్యూ అధికారులు, సీనియర్ నాయకుడు రామాంజనేయులు, మీనుగ గోపాల్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యు డు మల్లికార్జున, విద్యాకమిటీ చైర్మన్ శాంతి వర్ధన్ పాల్గొన్నారు.

శెట్టూరు: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా దళిత నాయకులు నివాళి అర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెస్ రాయుడు, ప్రవీణ్, క్రాంతి, కిష్టప్ప, మహేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు



మాట్లాడుతున్న పీడీ సలీంబాషా



43 ఉదేగోళంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

కళ్యాణదుర్గం రూరల్: భూ సమస్యల పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్‌డీఓ వసంత్‌బాబు తెలిపారు. శుక్రవారం గోళ్లలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్డీఓ వసంత్‌బాబు మాట్లాడారు. భూసమస్యలున్న వారు తమ సమస్యను రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. కళ్యాణదుర్గం మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి పంచాయతీలోనూ రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తామన్నారు.

రెవెన్యూ గ్రామ సదస్సులు ప్రారంభం

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లులో రెవెన్యూ గ్రామ సదస్సులు ప్రారంభించారు. తహసీల్దారు మునివేలు అధ్యక్షతన ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వివిధ భూ సమస్యలపై 19 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ మునివేలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నబీరసూల్, సర్వేయర్ రవితేజ, వీఆర్వో సురేంద్ర పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు ఐదు వినతులు

గుమ్మఘట్ట: మండలంలోని బేలోడు గ్రామంలో తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుకు ఐదు వినతులు అందినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీఓ రామకృష్ణ, డీటీ రఘు, ఆర్ఐ రామాంజనేయులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో ఒకే వినతి

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డిలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రుద్రంపల్లికి చెందిన రైతు మారెన్న తన పొలానికి రస్తా కావాలంటూ తహసీల్దార్ శ్రీనివాసులుకు విన్నవించారు. గతంలో రెవెన్యూ కార్యాలయంలో సమస్యలపై అర్జీలు ఇచ్చామని, స్పందనలేదని, అందుకోసం సదస్సుకు రాలేదని రైతులు బొమ్మలింగ, బాదపల్లెయ్య, తిప్పేస్వామి, శ్రీనివాసులు, ఉమేష్ తదితరులు తెలిపారు.

కణేకల్లు: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులను నిర్వహించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని 43 ఉడేగోళం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచు లావణ్య, వీఆర్వో వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుండిగానిపల్లిలో రెవెన్యూ సదస్సు

బ్రహ్మసముద్రం: మండలంలోని గుండిగానిపల్లిలో తహసీల్దార్ ఆర్.సుమతి ఆధ్వర్యంలో రెవెన్యూసదస్సు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఏసుజాతమ్మ అధ్యక్షతన ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్ పీడీ సలీంబాషా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నందకిశోర్, ఆర్ఐ నాగిరెడ్డి, వీఆర్వోలు లక్ష్మన్న, హనుమేష్, నాగరాజు, మల్లికార్జున, ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ మాజీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

కంబదూరు: మండలంలోని నూతిమడుగు గ్రామంలో శుక్రవారం భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలకిషన్, మండల ప్రత్యేక అధికారి మద్దిలేటి హాజరై అర్జీలు స్వీకరించారు. మొత్తం 8 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీటీ లక్ష్మీ నరసింహులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తిలో శుక్రవారం అధికారులు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో నాలుగు వినతులు వచ్చాయని తహసీల్దార్ షర్మిళ తెలిపారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుష్పావతి, మాజీ సహకార సంఘ అధ్యక్షుడు వెంకటనాయుడు, వీఆర్ఓ ప్రదీప్, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

కడదరబెంచిలో రెవెన్యూ సదస్సు

విడపనకల్లు: మండలంలో జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సునీతాబాయి తెలిపారు. శుక్రవారం మండలంలోని కడదరబెంచి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. శనివారం ఎస్.తిమ్మాపురంలో రెవెన్యూ సదస్సు ఉంటుందని తెలిపారు.

కూడేరు: మండలంలో శనివారం నుంచి జనవరి 7 వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మహబూబ్ బాషా శుక్రవారం తెలిపారు. తొలి రోజు శనివారం చోళసముద్రం, 9న తిమ్మాపురం, 11న ఉదయం ఎంఎంహళ్లి, మధ్యాహ్నం జయపురం, 13న ఇప్పేరు, 17న కలగళ్ల, 19న మరుట్ల, 21న ఉదిరిపికొండ, 24న కొర్రకోడు, 27న కమ్మూరు, జనవరి 2న బ్రాహ్మణపల్లి, 4న గొట్కూరు, 7న కూడేరులో గ్రామసభ ఉంటుందని తహసీల్దార్ తెలిపారు.

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రంలో శనివారం జరగాల్సిన రెవెన్యూ సదస్సు వాయిదా పడినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహిస్తుండడంతో గ్రామ రెవెన్యూ సదస్సు ఈ నెల 24కు వాయిదా వేసినట్లు తెలిపారు.

మడేనహళ్లిలో వైద్యశిబిరం

సాక్షి ఎఫెక్ట్..



పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టిన అధికారులు

డీ హీరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని మడేనహళ్లి లో అధికారులు వైద్యశిబిరం నిర్వహించారు. ×విషజ్వరాలతో చిన్నారుల బలి× శీర్షికన ×సాక్షి×లో శుక్రవారం వార్త ప్రచురితమైంది. దీనిపై జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అధికార యంత్రాంగం గ్రామానికి కదిలింది. వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్, ఇతర సిబ్బంది గ్రామంలో పర్యటించారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టారు. వారానికి ఓ సారి తప్పక డ్రైడే పాటించాలన్నారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి రక్తపూతలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ రాజశేఖర, సూపర్‌వైజర్ శాంతకుమారి, గ్రామ సర్పంచ్ బొమ్మన్న, ఏఎన్ఎం పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీ భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ శివ, గురునాథ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా



లీకేజీతో రహదారిపై పారుతున్న తాగునీరు

కూడేరు: మండల కేంద్రంలోని మూర్తి మీసేవ కేంద్రం వద్ద అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారి పక్కన తాగునీరు సరఫరా పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. గతంలోనూ పైపులైన్ లీకేజీ ఏర్పడగా, తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. అధికారులు స్పందించి లీకేజీకి మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

శెట్టూరు: అవగాహన ఉంటేనే ఎయిడ్స్ నియంత్రించొచ్చని డాక్టర్ తరుణసాయి, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాయత్రి, ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

కూడేరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి గర్భిణులు వైద్యపరీక్షలకు వచ్చారు. మండల వైద్యాధికారిణి లక్ష్మీనారాయణ గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాటు సారా ఊట ధ్వంసం

కంబదూరు: మండలంలోని మంద గ్రామ శివారులో ఎక్సైజ్ అధికారులు నాటుసారా తయారీ స్థావరంపై శుక్రవారం దాడులు చేశారు. 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. దాడులలో సీఐ సునీల్ కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలో పని చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను కలిసి అందజేశారు.

దుర్గంకు చేరుకున్న ఉమ్రాయాత్రికులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నుంచి 15 రోజుల క్రితం ఉమ్రా యాత్రకు (మక్కా, మదీనా) వెళ్లిన దాదాపు 120 మంది శుక్రవారం మధ్యాహ్నం క్షేమంగా స్వస్థలానికి చేరుకున్నారు. బెంగళూరుకు చెందిన అల్ అమన్ గ్రూపు ద్వారా వీరంతా యాత్రను పూర్తి చేసుకున్నారు. మక్కా, మదీనా యాత్ర అల్లా దయతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని యాత్రికులు మేస్త్రీ మహమ్మద్, నజీర్, మెకానిక్ అస్లాం తదితరులు తెలిపారు.

నేటి నుంచి 12 వరకు విధుల బహిష్కరణ

రాయదుర్గంటౌన్: రాయలసీమకు అడుగడుగునా జరుగుతున్న అన్యాయంపై న్యాయవాదులు నిరసన తెలియజేశారు. శుక్రవారం కోర్టు వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. 7 నుంచి 12 వరకు న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, కార్య దర్శి వన్నూరుస్వామి తెలిపారు. ఈ మేరకు న్యాయవాదులతో సమావేశం నిర్వహించి, అనంతరం నిరసన తెలిపారు. న్యాయవాదులు జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసన్, వాహాబ్, హరికృష్ణ, జాన్సన్, రఘునాయక్, మమత పాల్గొన్నారు.

ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడిగా ఎస్.తిప్పేస్వామి

కుందుర్పి: వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం డివిజన్ అధ్యక్షుడిగా కుందుర్పి మండలం జంబుగుంపలకు చెందిన ఎస్.తిప్పేస్వామి నియమితులైనట్లు ఎంపీపీ కమలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్, మండల కన్వీనర్ సత్యనారాయణ తదితరులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.